# మనం
## హైదరాబాద్
రంగారెడ్డి | మేడ్చల్

గురువారం | 7 | మే | 2026 పేజీలు:8




# అర్ధరాత్రి 'ఆడ' సింగం...
# మఫ్టీలో మేడం

సాధారణ మహిళగా బస్టాండ్‌లో ఒంటరిగా నిలబడిన సీపీ

ఆమెను వేధించిన సుమారు 40 మంది యువకులు

పట్టుబడిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులే

అందరినీ అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు

ఆకతాయిల ఆగడాలు అరికట్టేందుకు సీపీ సుమతి స్పెషల్ ఆపరేషన్

2

మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్గా బాధ్యతలు తీసుకున్న తొలిరోజే గ్రౌండ్ సిట్యుయేషన్‌పై ఫోకస్ చేసిన సుమతి.. పోకిరీలకు ఊహించని షాక్ ఇచ్చారు. అర్ధరాత్రి ఫీల్డ్లోకి ఎంట్రీ ఇచ్చిన ఆమె.. సంచలన ఆపరేషన్ నిర్వహించారు. ఇటీవల కాలంలో అరాచకాలకు అడ్డాగా మారిన దిల్సుఖ్నగర్ బస్టాండ్ను ఎంచుకున్నారు. అర్ధరాత్రి వేళ.. ఒంటరిగా, ఎలాంటి సెక్యూరిటీ లేకుండా.. ఆ ఏరియాకు వెళ్లారు సుమతి. పోలీస్ కమిషనర్గా కాదు, సగటు మహిళగా రోడ్డుపై బస్సుకోసం ఎదురుచూస్తూ నిల్చున్నారు. అర్ధరాత్రి 12గంటల నుంచి మూడింటి వరకు.. ఆమె అక్కడే ఉన్నారు. కమిషనర్గా సెక్యూరిటీ మధ్య కాదు.. కామన్ లేడీగా అర్ధరాత్రి రోడ్డెక్కితే.. పరిస్థితి ఎలా ఉంటుందో, కళ్లారా చూశారు.



## పార్కుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం

దోమల నివారణకు పక్డబందీ చర్యలు

రోడ్డుపై వ్యర్థాలు వెంటనే తొలగింపు

క్షేత్ర స్థాయి పరిశీలనలో ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

2



రైతులు, హమాలీల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ ఈటల

## బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్‌లో
# ప్రజాపాలన-రైతువారం కార్యక్రమం

2

బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్లో ప్రజాపాలన-రైతువారం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, హమాలీల సమస్యలపై ఎంపీ ఈటల ఆందోళన వ్యక్తం చేశారు.



6

## చీకటి పడిందా..
# దందా షురూ

ప్రజా పాలనలో ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యం

ప్రజా పాలనలో చేసిన ఫిర్యాదుల ను లైట్ తీసుకుంటున్న మట్టి అక్రమ తరలింపు దారులు

సమగ్ర విచారణ జరిపి అక్రమంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకోవాలని డిమాండ్లు

# అర్ధరాత్రి "ఆడ"సింగం... మఫ్టీలో మేడం

**సాధారణ మహిళగా బస్టాండ్‌లో ఒంటరిగా నిలబడిన సీపీ**
**ఆమెను వేధించిన సుమారు 40 మంది యువకులు**
**పట్టుబడిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులే**
**అందరినీ అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు**
**ఆకతాయిల ఆగడాలు అరికట్టేందుకు సీపీ సుమతి స్పెషల్ ఆపరేషన్**








హైదరాబాద్, మే 6 ( మనం న్యూస్): మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్గా బాధ్యతలు తీసుకున్న తొలిరోజే గ్రౌండ్ సిట్యుయేషన్‌పై ఫోకస్ చేసిన సుమతి.. పోకిరీలకు ఊహించని షాక్ ఇచ్చారు. అర్ధరాత్రి ఫీల్డ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆమె.. సంచలన ఆపరేషన్ నిర్వహించారు. ఇటీవల కాలంలో అరాచకాలకు అడ్డాగా మారిన దిల్సుఖ్నగర్ బస్టాండ్ను ఎంచుకున్నారు. అర్ధరాత్రి వేళ.. ఒంటరిగా, ఎలాంటి సెక్యూరిటీ లేకుండా.. ఆ ఏరియాకు వెళ్లారు సుమతి. పోలీస్ కమిషనర్గా కాదు, సగటు మహిళగా రోడ్డుపై బస్సుకోసం ఎదురుచూస్తూ నిల్చున్నారు. అర్ధరాత్రి 12గంటల నుంచి మూడింటి వరకు.. ఆమె అక్కడే ఉన్నారు. కమిషనర్గా సెక్యూరిటీ మధ్య కాదు.. కామన్ లేడీగా అర్ధరాత్రి రోడ్డెక్కితే.. పరిస్థితి ఎలా ఉంటుందో, కళ్లారా చూశారు.

ఇక, ఇంతలో అక్కడ అసలు సినిమా మొదలైంది. సుమతి ఎవరో తెలియక పోకిరీలు చుట్టు ముట్టేశారు. అందరూ వస్తావా అనేవాళ్లే? ఎంతివ్వాలంటూ ఆఫర్ ఇచ్చేవాళ్లే? ఎటు వెళ్దామంటూ అడిగే బాపతుగాళ్లే? అసలు ఇప్పటివరకూ ఆడముఖమే చూడనట్టుగా ఎగబడిపోయారు కొందరు. ఒకటి కాదు రెండు కాదు, దాదాపు మూడుగంటల పాటు.. దిల్ సుఖ్ నగర్ మెయిన్రోడ్డుపై ఇదే సీన్. అటువైపుగా ఒక్క పోలీస్ కూడా రాలేదు, పెట్రోలింగ్ వెహికిలూ రాలేదు. దీంతో, మరింత రెచ్చిపోయిన పోకిరీలు.. ఆమె తప్పించుకుని ముందుకు వెళ్తున్నా వినలేదు. బైకులు తీసుకొచ్చి ఆమె ముందే ఆపారు. వెకిలి చేష్టలతో విసుగు పుట్టించారు.

సుమతిని చుట్టుముట్టిన పోకిరిల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. వాళ్లంతా మద్యం, గంజాయి మత్తులో ఉన్నారు. ఆ మైకంలోనే..అసభ్య ప్రశ్నలతో సుమతిని తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. అయినా ధైర్యంతో అక్కడే నిలబడి.. అందర్నీ గమనిస్తూ ఉండిపోయారు సుమతి. చివరాఖరికి సమయం మూడున్నర అవుతుండగా అటువైపు వచ్చాడో బీట్ కానిస్టేబుల్. అప్పటిదాకా ఆమె చుట్టూ మృగాళ్ల మధ్య అక్కడ ఒంటరే. అప్పుడే ఆమె ఎవరో తెలిసింది. ఆ తర్వాత ఓ ఎస్సై వచ్చి సెల్యూట్ కొట్టగానే.. ఆమె లేడీ సింగం విశ్వనగరపు తొలి మహిళా పోలీస్ కమిషనర్ ఐపీఎస్ సుమతి అని తెలిసిపోయింది. అది చూసి షాకవడం పోకిరీల వంతయ్యింది.

అప్పటిదాకా.. క్యా పొట్టీ హై మామా అంటూ కామెంటేసిన ఆకతాయిలు.. పోలీస్ జీప్ ఎక్కాల్సి వచ్చింది. ఈ మూడుగంటల ఆపరేషన్లో దాదాపు 40మంది పోకిరీల పనిపట్టారు ఐపీఎస్ సుమతి. వాళ్లందరినీ అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. వారిలో ఎక్కువ మంది విద్యార్థులు, ఉద్యోగార్థులే ఉన్నట్టు గుర్తించారు. చుట్టూ ఉన్న హాస్టల్స్లో నివాసముంటున్న ఈ బ్యాచ్.. రాత్రయితే చాలు ఇలా రోడ్లమీద పడుతున్నట్టు గుర్తించిన సుమతి మూడ్రోజులుగా ఈ ఏరియాపై స్పెషల్ ఫోకస్ చేశారు. అలాంటి బ్యాచ్కు ఇప్పుడు.. అదిరిపోయే షాకిచ్చారు. రోడ్డుపై ఆడపిల్ల కనిపించగానే చొంగ కార్చడం కాదు చొరవ తీసుకుని వీలైతే సాయం చేయాలని సూచించారు. చదువు, కెరీర్ మీద ఫోకస్ చేయాలనీ బ్రెయిన్ వాష్ చేయడమే కాదు మద్యం, గంజాయి అలవాట్లను వదులుకోకపోతే తోకలు కత్తిరిస్తానని హెచ్చరించి పంపించారు.

అర్ధరాత్రి ఆడసింగం హైదరాబాద్లో ఇప్పుడీ స్పెషల్ ఆపరేషన్ హాట్టాపిక్గా మారింది. అయితే ఇలాంటి సాహసాలు చేయడం సుమతికి కొత్తేం కాదు. 2001లో డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్నాక కాజీపేట రైల్వే స్టేషన్ దగ్గర కూడా ఇలాగే నిలబడ్డారు సుమతి. ఆడది కనిపిస్తే అంగడి సరుకులా భావించే మగమృగాళ్లకు బుద్ధి చెప్పారు. సరిగ్గా పాతికేళ్ల తరువాత మళ్లీ అలాగే తనస్టయిల్లో పోకిరీలకు బుద్ధి చెప్పారు. కాకపోతే, ఈసారి అడ్డా దిల్సుఖ్నగర్ బస్టాప్కు మారింది. ఆవిడ ఐపీఎస్ సుమతి కాబట్టి పక్కా వ్యూహంతో, ప్లానింగ్తో వెళ్లారు కాబట్టి ఎలాంటి ప్రమాదమూ జరగలేదు. అదే నిజంగా ఒక కామన్ ఉమన్ ఆ ప్లేసులో ఉండుంటే ఆ నలభై మంది మృగాళ్ల మధ్య.. పరిస్థితి ఏమయ్యేది. ఊహించడానికే భయానకంగా ఉంది కదా. అంటే.. ఇప్పటికీ హైదరాబాద్ నగరంలో అలాంటి భయానక పరిస్థితులు ఉన్నాయనే దానికి.. మాత్రం లేటెస్ట్ పోలీస్ ఆపరేషన్.. అద్దం పడుతోంది.

## పార్కుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం

**దోమల నివారణకు పక్డబందీ చర్యలు**
**రోడ్డుపై వ్యర్థాలు వెంటనే తొలగింపు**
**క్షేత్ర స్థాయి పరిశీలనలో ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి**



మేడ్చల్, మే 6 ( మనం జిల్లా ప్రతినిధి): 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం రోజున కాప్రా సర్కిల్ లోని హైటెన్షన్ రోడ్, శ్రీనివాస నగర్, రాజరాజేశ్వరీ కాలనీ, లక్ష్మీ నగర్, వెస్టన్ బ్లిస్ కాలనీలో అధికారులు సిబ్బందితో కలిసి పర్యటించారు.

మొదటహైటెన్షన్ రోడ్ లో పర్యటించిన కమిషనర్ విద్యుత్ స్తంభాలకు అనధికారంగా అతికించిన ప్లకార్డులు, ప్రకటన బోర్డులను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీనికి బాధ్యులైన వ్యక్తులు లేదా ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటూ జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా రోడ్ కారిడార్లో శానిటేషన్ పరిస్థితులను సమీక్షించి, గ్రీన్ వ్యర్థాలు, భవన నిర్మాణ వ్యర్థాలను వెంటనే తొలగించి పరిశుభ్రతను కాపాడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

అనంతరం శ్రీనివాస నగర్ కాలనీ అసోసియేషన్ నిర్వహిస్తున్న పార్కు మెయింటెనెన్స్ కార్యకలాపాలు మరియు పార్క్ నిర్వహణకు సంబంధించిన చెల్లింపు ప్రక్రియ మీద కమిషనర్ సమీక్ష నిర్వహించారు. పబ్లిక్ సౌకర్యాలు మరియు పిల్లల భద్రతను



మెరుగుపరచేందుకు, డ్యామేజ్ అయిన ఆట వస్తువులకు వెంటనే మరమ్మతు చేయాలని, పార్క్లని వినోద సౌకర్యాలను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.

తన పర్యటనలో నిర్లక్ష్యంగా వదిలేసిన ఇంటిని గుర్తించిన కమిషనర్ ఆ ఇంటి యజమానిని వెంటనే సంప్రదించి, ప్రజా పరిశుభ్రత మరియు భద్రతకు భంగం కలిగిస్తున్నందుకు కఠిన చర్యలు తీసుకుంటూ జరిమానాలు విధించాలని సూచించారు. అలాగే ఓపెన్ ల్యాండ్ స్థానికులు ఆక్రమణ చేసినట్లు గుర్తించి, టౌన్ ప్లానింగ్ మరియు ఇంజినీరింగ్ విభాగాలు భూమి అసలు పత్రాలను సేకరించి, సంయుక్తంగా సమీక్ష చేసి పూర్తి కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించారు.

రాజరాజేశ్వరి కాలనీలో ల్యాండ్మార్క్ అపార్ట్మెంట్ ముందు ఉన్న నాళా డీసిల్టింగ్ పనులను పరిశీలించి, వర్షపు నీరు సజావుగా పారేందుకు మరియు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరువాత వేంపుగూడ డివిజన్లోని లక్ష్మీ నగర్ మరియు వెస్టన్ బ్లిస్ కాలనీలలో దోమల పెరుగుదల ప్రాంతాలను గుర్తిస్తూ, ఎంటమాలజీ విభాగం చేపడుతున్న నివారణ చర్యలను సమీక్షించారు. వెస్టన్ బ్లిస్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో జరిగిన సమావేశంలో, వారి పరిధిలో ఉన్న నిల్వ నీటిని వెంటనే తొలగించి, దోమల నియంత్రణ చర్యలకు సహకరించాలని కమిషనర్ సూచించారు.

## బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్‌లో ప్రజాపాలన-రైతువారం కార్యక్రమం

**రైతులు, హమాలీల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ ఈటల..**




సికింద్రాబాద్, మే 06 (మనం న్యూస్): బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్లో ప్రజాపాలన-రైతువారం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, హమాలీల సమస్యలపై ఎంపీ ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించినప్పుడే ప్రజల సమస్యలను పరిష్కార దిశగా తీసుకెళ్లగలమని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజల దగ్గరకు వెళ్లి సమస్యలను తెలుసుకుంటే వేగంగా పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. ఇటీవల మార్కెట్లో జరిగిన ధర్నాలో పాల్గొని సమస్యలను తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మార్కెట్ అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్గా ఉన్న బోయినపల్లిలో రైతులు, కార్మికులు సంతృప్తిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంటలు చెడిపోవడం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని



ఆవేదన వ్యక్తం చేశారు. తూకాలు, ధరల్లో మోసాలు లేకుండా చూడాలని, హమాలీలకు వసతి, శౌచాలయాలు, దోమల నివారణ వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. మార్కెట్ పరిశుభ్రత మెరుగుపరచి, వినియోగదారులు ఇబ్బందులు లేకుండా వచ్చేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆనంద్, సెక్రటరీ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ పేరుతో మోసాలు

**అందిన కాడికి దండుకున్న కేటుగాడు**
**పోలీసుల అదుపులో నకిలీ జోనల్ కమిషనర్**
**పోలీస్ స్టేషన్ కు క్యూ కడుతున్న బాధితులు**

మేడ్చల్, మే 6 ( మనం జిల్లా ప్రతినిధి): అతను ఒక మామూలు కారు డ్రైవర్.. అయితే అక్రమ సంపాదన కోసం నకిలీ జోనల్ కమిషనర్ గా మారాడు. తాను జోనల్ కమిషనర్ అని. తాను ఏది చెప్తే అది జరుగుతుందని. పలు టీ స్టాల్స్ ను రోడ్ల పక్కన చిరు వ్యాపారస్తులు వేసుకున్న డబ్బులకు అనుమతులు లేవని వాటిని కూల్చివేస్తానంటూ జనాలను భయపెడుతూ అందిన కాడికి దోచుకుంటున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న బాధితులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ కు క్యూ కడుతున్నారు.



**వివరాలు ఇలా ఉన్నాయి**

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కు చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి వృత్తి రిత్యా కార్ డ్రైవర్. అయితే అక్రమంగా డబ్బులు సంపాదించాలన్న దురాశతో నకిలీ జోనల్ కమిషనర్ అవతారం ఎత్తాడు. తను సీక్రెట్ గా నియమించబడ్డ జోనల్ కమిషనర్ ను అంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాడు. తాను ఎంత చెప్తే అంతేనని మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ తాను నిరంతరం మాట్లాడుకుంటామని, అంటూ ప్రజలకు మోసపూరిత మాటలను చెబుతూ అందిన కాడికి దోచుకున్నాడు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తన ఇంటికి వచ్చి సీక్రెట్ గా మాట్లాడి వెళ్లారని, సమయం వచ్చినప్పుడు తాను ఎంత పెద్ద అధికారినో బయటపడుతుందని, తాను ఒక సంతకం పెడితే చాలు అక్రమ కట్టడాలను అధికారులు కూల్చి వేస్తారని కనిపించిన వారందరికీ చెప్పుతూ వచ్చాడు. మేడ్చల్ పట్టణం కేఎల్ఆర్ లో ఉన్న టీ స్టాల్స్ అన్ని అక్రమంగా నిర్మించారని తాను అడిగినంత ఇస్తే అక్రమ నిర్మాణాలను కూల్చి వేయకుండా ఉంటాం అంటూ నమ్మిస్తూ మోసాలకు దిగాడు. అప్పటికే ఓ టీ స్టాల్ యజమాని నుండి రూ. 5 వేలు తీసుకున్నాడు. మరో రూ. 7వేలు కావాలంటూ ఒత్తిడి చేయడంతో సదరు టీ స్టాల్ యజమానికి అనుమానం వచ్చి 100కు డయల్ చేసి మేడ్చల్ పోలీసులకు పట్టించాడు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు మేము సైతం మోసపోయాం అంటూ ఒకరు ఒకరు బయటకు వచ్చారు. ప్రస్తుతం నకిలీ జోనల్ కమిషనర్ శ్రీకాంత్ పోలీస్ అదుపులో ఉండడంతో బాధితులు పోలీస్ స్టేషన్ టూ క్యూ కట్టారు.

**జిహెచ్ఎంసి సిబ్బంది నరేష్ కు నకిలీ అధికారి శ్రీకాంత్ కు సంబంధం ఏంటి?**



నకిలీ జోనల్ కమిషనర్ శ్రీకాంత్ చేతిలో మేడ్చల్ జిహెచ్ఎంసి సిబ్బంది నరేష్ సైతం మోసపోయినట్లు సమాచారం. ప్రమోషన్ ఇప్పిస్తానంటూ సదరు నకిలీ అధికారి శ్రీకాంత్ మేడ్చల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో పనిచేసే శానిటేషన్ ఫీల్ అధికారి ( ఎస్ ఎఫ్ ఏ )నరేష్ కు పదోన్నతి కల్పిస్తాను అంటూ నరేష్ను తన బుట్టలో వేసుకున్నాడు. అతని వద్దనుండి నకిలీ అధికారి శ్రీకాంత్ రూ. 50 తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా సదరు నకిలీ అధికారి శ్రీకాంత్ పదిమందిలో ఉండగా జిహెచ్ఎంసి కి చెందిన శానిటరీ ఫీల్ అధికారి నరేష్ శ్రీకాంత్ ను సార్ సార్ అంటూ పిలవడంతో జనాలు నకిలీ అధికారి శ్రీకాంత్ నిజమేనా అధికారి కావచ్చు నేమో అంటూ నమ్మినట్లు తెలుస్తోంది ఒక జిహెచ్ఎంసి అధికారి సార్ సార్ అని పిలవడం వల్ల జనాలు నకిలీ అధికారిని నిజమైన అధికారి గా భావించినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య అక్రమ లావాదేవీలు సాగినట్లు సమాచారం. పోలీసులు లోతుగా విచారణ జరుగుతే వాస్తవాలు బయటకు వస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు. శానిటరీ ఫీల్ అధికారి నరేష్ కు ఈ నకిలీ జోనల్ కమిషనర్ ఎలా అర్థం కావడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. నరేష్ ను ప్రశ్నిస్తే అసలు విషయం బయటకు వస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు

**పారిశుద్ధ్య కార్మికులకు నకిలీ జోనల్ కమిషనర్ చుక్కలు**

తాను జోనల్ కమిషనర్ ను అంటూ పారిశుద్ధ్య కార్మికుల కు చుక్కలు చూపించినట్లు తెలుస్తుంది. తాను చెప్పినట్టు చెయ్యాలి అంటే రాత్రి 11 గంటల వరకు పారిశుద్ధ్య కార్మికులచే పనులు చేయించినట్లు పారిశుద్ధ్య కార్మికులు ఆరోపిస్తున్నారు. రాత్రి 11 గంటల వరకు రోడ్లను ఊడిపిస్తూ తాను చెప్పే వరకు పనులు చేయాలి లేకపోతే ఉద్యోగాలను తీసేస్తానంటూ బెదిరించారని బాధితులు తెలిపారు. కేఎల్ఆర్ ప్రాంతంలో తాను మారువేషంలో ఉన్న జోనల్ కమిషనర్ ను అంటూ పాన్ డబ్బాల నుండి సిగరెట్లను తీసుకెళ్లడం.. ఇదేమిటి ప్రశ్నిస్తే నేను జోనల్ కమిషనర్ ను.. నన్ను డబ్బులు అడుగుతున్నావా.. మీ సిగరెట్ డబ్బా లేకుండా చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



**పోలీస్ స్టేషన్ కు క్యూ కట్టిన బాధితులు**

నకిలీ జోనల్ కమిషనర్ ను పోలీసులు అదుపులో కి తీసుకున్నారు అన్న విషయం తెలవడంతో బాధితులు పోలీస్ స్టేషన్ కు క్యూ కట్టారు. పోలీస్ స్టేషన్లో ఒక్కొక్కరు నకిలీ జోనల్ కమిషనర్ చేతిలో ఎలాఎలామోసపోయామో పోలీసులకు వివరించారు. దాదాపు 15 రోజులలోనే తాను జోనల్ కమిషనర్ అని ప్రజలను నమ్మించడం.. వారి వద్ద నుండి దాదాపు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకోవడం జరిగిపోయింది.

## హెచ్ఎంటీ నగర్లో రూ.1.10 కోట్ల సిమెంట్ రోడ్ల పనుల పర్యవేక్షణ

నాచారం, మే 06 (మనం న్యూస్) హెచ్ఎంటీ నగర్ కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కాలనీ వెల్ఫేర్ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో సమగ్ర రోడ్ల అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ విన్నపం మేరకు రూ.1.10 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా హెచ్ఎంటీ నగర్ కమాన్ నుంచి సిసిఎంబి క్వార్టర్స్ వరకు సీఆర్ఎంపీ రోడ్ల పనులు కూడా ఆమోదం పొందాయని చెప్పారు. ఇంకా ఎక్కడైనా రోడ్లు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైన నిధుల కోసం ఎమ్మెల్యేతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రామ్ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు యాదగిరి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బాల్ రెడ్డి, మక్బూల్, బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## బక్షిగూడలో రోడ్డు మరమ్మతులపై స్థానిక నాయకుల తనిఖీ

**- నాణ్యత, వేగానికి ప్రాధాన్యం**

కాప్రా సర్కిల్, మే 6 (మనం న్యూస్) : కాప్రా సర్కిల్ పరిధిలోని 19వ డివిజన్లో బక్షిగూడ ప్రాంతంలో కొనసాగుతున్న రోడ్డు మరమ్మతు పనులను బుధవారం స్థానిక డివిజన్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య మరియు స్థానిక సీనియర్ నాయకులు పరిశీలించారు.

ఈ సందర్భంగా నాయకులు పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, రోడ్డు మరమ్మతులు వేగవంతంగా, ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా వారు సూచించారు. ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రాంత అభివృద్ధికి బాటలు వేయడం లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బెస్త రమేష్, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారాసిగూడలో నో స్మోకింగ్ బోర్డుల పంపిణీ

సికింద్రాబాద్, మే 06 (మనం న్యూస్) వారాసిగూడ పోలీస్ పరిధిలో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పాన్ షాపు యజమానులకు నో స్మోకింగ్ బోర్డులను వారసిగూడా పోలీసులు బుధవారం పంపిణీ చేశారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయకుండా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పోలీసు అధికారులు తెలిపారు. పంపిణీ చేసిన బోర్డులను ప్రతి పాన్ షాపు వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాల్సిందిగా యజమానులకు సూచించారు. బోర్డు ఉన్న ప్రదేశంలో ఎవరైనా సిగరెట్ తాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ హెచ్చరించారు. అలాగే బోర్డు ఏర్పాటు చేయని పాన్ షాపు యజమానులపైనా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, ధూమపానం వల్ల కలిగే ప్రమాదాలను తగ్గించేందుకు ఈ చర్యలు కీలకమని అధికారులు పేర్కొన్నారు.








## సికింద్రాబాద్లో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్, మే 06 (మనం న్యూస్) సికింద్రాబాద్-లాలాగూడ రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం సుమారు ఐదున్నర గంటల సమయంలో 55-60 సంవత్సరాల వయసుగల గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పట్టాలపై తలను పెట్టుకుని పడుకోగా, గుర్తుతెలియని రైలు తలపై నుంచి వెళ్లడంతో మృతుడి తల తీవ్రంగా ఛిద్రమైంది. మృతుడి ఎడమ చేతిపై 'పోచమ్మ' అనే పేరుతో పచ్చబొట్టు ఉండగా, పింక్, బ్రౌన్, వైట్ రంగుల నిలువు గీతల ఫుల్ హ్యాండ్స్ షర్ట్, అలాగే బ్లూ, వైట్, బ్రౌన్ చెక్స్ లుంగీ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లభించలేదు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్ ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు, మృతదేహాన్ని గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ 8712658581 నంబర్, లేదా దర్యాప్తు అధికారి 9666280808 లను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## ఓయూ ప్రజాసంబంధాల విభాగంలో మార్పులు

**ఓయూ పీఆర్ఓ గా రఘుపతి, సిపిఆర్ఓ గా ప్రో. ప్యాట్రిక్..**







సికింద్రాబాద్, మే 06 (మనం న్యూస్) ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యా, పరిశోధన కార్యకలాపాల సమాచారాన్ని మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో ప్రజాసంబంధాల విభాగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ఆదేశాల మేరకు ప్రస్తుతం ఓయూ ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ)గా ఉన్న ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ను ప్రధాన పౌరసంబంధాల అధికారి (సిపిఆర్ఓ)గా నియమిస్తూ పాలనా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ (ఈఎంఆర్సి) సంచాలకుడు పి. రఘుపతిని కొత్త ప్రజాసంబంధాల అధికారి (పిఆర్ఓ)గా నియమించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ విశ్వవిద్యాలయం, సమాజం మధ్య అనుసంధానంలో ప్రజాసంబంధాల విభాగం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఓయూలో జరుగుతున్న పరిశోధనలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మరింత చురుకుదనం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, వీసీ ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

# సుదీర్ఘకాల సేవలందించిన కార్యకర్తలకే ప్రాధాన్యం ఇవ్వాలి

**- చర్లపల్లి కాంగ్రెస్ నాయకుల ఏకగ్రీవ తీర్మానం..**



చర్లపల్లి, మే 6 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని చర్లపల్లి కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఈసీ నగర్లోని కమిటీ హాల్లో చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు గడ్డం యాదగిరి మాట్లాడుతూ, పార్టీపై నమ్మకంతో నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలే పార్టీ బలోపేతానికి ప్రధాన ఆధారం అని అన్నారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనా వెనుకడుగు వేయకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని, వారిని ఆహ్వానిస్తూ ఐకమత్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అయితే, గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్త డివిజన్లు ఏర్పడిన నేపథ్యంలో, ఉమ్మడి చర్లపల్లి డివిజన్కు నూతన కమిటీ ఏర్పాటులో సుదీర్ఘకాలంగా సేవలందించిన సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఇటీవల ఇతర పార్టీల నుంచి చేరిన వారికి వారి గత రాజకీయ ప్రస్థానం, సేవలను పరిగణనలోకి తీసుకుని సముచిత స్థానాలు కల్పించాలని సూచించారు. అదే సమయంలో, నూతన కమిటీ ఏర్పాటు ప్రక్రియలో కొంతమంది నేరపూరిత వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ మాజీ కార్పొరేటర్ ఒంటెద్దు పోకడలను తీవ్రంగా ఖండించారు.



ఈ సమావేశంలో పాత సీనియర్ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇవ్వాలని, వారిలోనే ఒకరికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి అప్పగించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నూతన కమిటీలో వారికి కీలక పదవులు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్ గౌడ్, నిరజా రెడ్డి, బాలయ్య గౌడ్, వంశీ, ఆనంద్ రాజు గౌడ్, సర్పరాజ్, ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, ప్రేమ్ కుమార్, బిక్షపతి, ముస్తాక్, కె.వి.ఎల్.ఎన్ రావు, లతీఫ్, స్వామి రాజు, డప్పు గణేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## పబ్బతి నరేష్ 2వ వర్ధంతి రాగి అంబలి పంపిణి

**వేసవి కాలం రాగి అంబలి తో ఆరోగ్యం సుభిక్షం**

**మానవసేవ యే మాధవసేవ అంటూ పబ్బతి నరేష్ 2వ వర్ధంతి,రాగి అంబలి పంపిణి చేసిన కుటుంబ సభ్యులు**

(తలకొండపల్లి మే06/మనం న్యూస్): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర పబ్బతి నరేష్ 2వ వర్ధంతి,సందర్భంగా పబ్బతి పద్మమ్మ కొడుకు శివదత్త (కానిస్టేబుల్)(రాగి అంబలి)అరటి పండ్లు పంపిణీ,వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శివదత్త మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్బతి శివ దత్త కుటుంబ సభ్యులు ,వెంకటాపూర్ ఉప సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు, ఆరిఫ్, విజయ్, శేఖర్, వినోద్,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో కారుణ్య నియామక పత్రాల అందజేత

సికింద్రాబాద్, మే 06 (మనం న్యూస్) కుటుంబ సభ్యులను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. విధుల్లో ఉండగానే అకాల మరణం చెందిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన అర్హులైన ముగ్గురికి కారుణ్య ప్రాతిపదికన నియామక పత్రాలను బుధవారం పరిపాలనా భవన్లో ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అందజేశారు. ఈ సందర్భంగా జి. శ్రీకాంత్ను ఆఫీస్ సబార్డినేట్గా, కె. ప్రసాద్ను జూనియర్ అసిస్టెంట్గా, పి.







శ్వేతను జూనియర్ అసిస్టెంట్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ, మరణించిన ఉద్యోగుల కుటుంబాలను సకాలంలో ఆదుకోవడం విశ్వవిద్యాలయం ముఖ్య బాధ్యతగా భావిస్తుందని తెలిపారు. కొత్తగా నియమితులైన సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, జాయింట్ రిజిస్ట్రార్, ఇన్చార్జ్ ఫైనాన్స్ ఆఫీసర్ వై. నీరజ పాల్గొని కొత్త సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# పరేడ్ గ్రౌండ్ మోదీ సభను విజయవంతం చేయండి

**భాజపా నేత, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం పిలుపు**
**చేవెళ్లలో ఘనంగా సన్నాహక సమావేశం**
**భారీగా తరలిరావాలని కార్యకర్తలకు దిశానిర్దేశం**




చేవెళ్ల, మే 6 (మనం న్యూస్): హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఈ నెల 10న నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ జనగ్రహ బహిరంగ సభను విజయవంతం చేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, భాజపా సీనియర్ నాయకులు కె.ఎస్. రత్నం పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్లలో మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కె.ఎస్. రత్నం మాట్లాడుతూ...... కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలుపుతోందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం పెద్దపీట వేస్తోందని, ఆ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ బహిరంగ సభ ఒక గొప్ప వేదిక అని ఆయన పేర్కొన్నారు.

గ్రామ స్థాయి నుంచి భారీ సమీకరణ చేవెళ్ల నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు సభకు తరలివచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని నాయకులకు సూచించారు. ప్రతి గ్రామంలోనూ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి, జన సమీకరణలో ఎక్కడా లోటు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాణిక్య రెడ్డి, అశోక్ పత్తి, సత్యనారాయణ, కరికె శ్రీనివాస్, చీర శ్రీనివాస్, కుమార్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, అభిషేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రిషికేశ్, ఉమాశంకర్ రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ధరల పెంపుపై చేవెళ్లలో సిపిఐ నిరసన

**- పేదల నడ్డి విరుస్తున్న కేంద్రం**
**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి**

చేవెళ్ల, మే 6 (మనం న్యూస్): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తోంది.. వికసిత్ భారత్ అంటే ధరల మీద ధరలు పెంచడమేనా?' అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. రామస్వామి నిలదీశారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి పేదలను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరిగి ప్రజల తలసరి ఆదాయం దారుణంగా పడిపోయిందని దుయ్యబట్టారు. ఒకపక్క రైతు కూలీలు, కార్మికులకు కనీస వేతనాలు లేక కుటుంబ భారం మోయలేక అల్లాడుతుంటే, మోదీ ప్రభుత్వం మాత్రం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ సామాన్యులపై భారాలు మోపుతోందని మండిపడ్డారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసనలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, రామన్నగూడెం గ్రామ కార్యదర్శి పాపయ్య పాల్గొన్నారు. వీరితో పాటు భవన నిర్మాణ కార్మికులు మల్లయ్య, వెంకయ్య, యాదమ్మ, నరసింహులు, వెంకటమ్మ, రాజు తదితరులు పాల్గొని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

**సిపిఐ పార్టీ డిమాండ్**

**ఇంధన ధరల పెంపుతో సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం:-రచ్చ కిషన్ సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి**

మేడిపల్లి:మే -6(మనం న్యూస్):

మేడిపల్లి:బోడుప్పల్ సర్కిల్ 9వ, డివిజన్ వరంగల్ హైవే ఉప్పల్ బస్ డిపో ముందు మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ మరియు డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ.దేశంలోని సాధారణ ప్రజలపై పెరుగుతున్న జీవన వ్యయ భారం నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ (ఎల్పీజీ) ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ పార్టీగా మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.

ఇంధన ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగి, దాని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై పడుతోంది. దీనివల్ల సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మధ్య తరగతి మరియు దిగువ తరగతి కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి మరింతగా పెరిగింది.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ ధరలను తగ్గించాలి. అంతేకాకుండా, భవిష్యత్తులో ఇంధన ధరల నియంత్రణ కోసం స్థిరమైన విధానాన్ని అమలు చేయాలి.

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాము. లేనిపక్షంలో, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని సిపిఐ గా మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మండల పార్టీ సహాయ కార్యదర్శి లో సిహెచ్ మాధవి, జి నాగరాజు, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దండు రమేష్, బీసీ సంఘం జిల్లా నాయకులు కె ప్రమీల, బాపురాజు, బి కే ఎం యు మండల కార్యదర్శి మరియు అధ్యక్షులు కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యులు రామతార, సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, సోమరాజు, పి ఆండాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,





# విపక్షాలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర విమర్శలు

**రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నారని ఆగ్రహం..**
**రాజ్యాంగంలో ఏమి ఉందో రాహుల్ గాంధీకి కనీస అవగాహన లేదు..**





సికింద్రాబాద్, మే 06 (మనం న్యూస్) రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మే 10న ప్రధాని నరేంద్ర మోదీ సభ ఏర్పాట్లలో భాగంగా లాలాపేటలో వాల్ రైటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, విపక్షాల వైఖరిని తప్పుబట్టారు. దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ప్రజాభిమానం తాజా ఎన్నికల ఫలితాల్లో స్పష్టమైందని పేర్కొన్నారు. విభజన రాజకీయాలు చేసే పార్టీలకు ప్రజలు గట్టి సమాధానం ఇస్తున్నారని, తెలంగాణలో కూడా బీజేపీకి అనుకూల గాలులు వీస్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు. బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాతీర్పును అవమానించడమేనని అన్నారు. చేతిలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీకి అందులో ఏముందో కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్న మమతా బెనర్జీతో కాంగ్రెస్ చేతులు కలపడం సిగ్గుచేటని మండిపడ్డారు. మరోవైపు మొన్నటి వరకు 'ఓటు చోరీ' అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్, ఇప్పుడు 'సీటు చోరీ' అంటూ కొత్త పల్లవి అందుకోవడం వారి దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజాతీర్పును, రాజ్యాంగాన్ని దిక్కరించే అధికారం ఎవరికీ లేదని హెచ్చరించారు. ఇక మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ సభకు భారీగా తరలివచ్చి మార్పుకు నాంది పలకాలని ప్రజలను ఆయన కోరారు.

# అక్రమంగా ఎర్రచందనం చెట్ల నరికివేత

**పట్టుకున్న అటవీ శాఖ అధికారులు**

మేడ్చల్, మే 6 ( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ పట్టణం ఏ ఎల్ ఆర్ వెంచర్ ఫేస్ 2 రోడ్డు నెంబర్ 8లో అక్రమంగా ఎర్రచందనం చెట్లు నరికి ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను నరికి అక్రమంగా ట్రాక్టర్లో వేసుకొని తరలిస్తుండగా అటవీ శాఖ కానిస్టేబుల్ ప్రసాద్, సందీప్ లు పట్టుకున్నారు. ట్రాక్టర్ తో పాటు నరికిన ఎర్రచందనం మొద్దులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ కానిస్టేబుల్ ప్రసాద్ సందీప్ లను పలువురు అభినందిస్తున్నారు.







# రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

(తలకొండపల్లి మే06/మనం న్యూస్) : తలకొండపల్లి మండల పరిధిలోని షాద్ నగర్ రోడ్డులో ఉన్న కాటన్ మిల్లు దగ్గర గుర్తుతెలియని లారీ ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే మహిళా మృతి చెందడంతో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది తదితర

# అక్రిడిటేషన్ ల ప్రక్రియను వేగవంతం చేయాలి

**సోమయ్య కేసుతో మాకు సంబంధం లేదు**
**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటి.**

హైదరాబాద్ , మే 06(మనం న్యూస్ ):జర్నలిస్టుల విధుల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అక్రిడిటేషన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అన్ని జిల్లాల్లో కూడా త్వరగా జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు నిర్వహించి అక్రిడిటేషన్ కార్డులు జారీచేయాలని వారు సూచించారు. గత రెండున్నర సంవత్సరాలుగా కొత్త అక్రిడిటేషన్ కార్డుల్లేక జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అయితే రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల నిర్ణయాలను ఆపాలంటూ టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో మామిడి సోమయ్య హైకోర్టులో వేసిన కేసుతో మాకు సంబంధం లేదని స్పష్టం చేశారు. సోమయ్య వర్కింగ్ జర్నలిస్టు కాదని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆయన చర్యలను పాత్రికేయ సమాజం గమనించాలని సూచించారు. వ్యక్తిగత స్వార్థం కోసం ఆశేష జర్నలిస్టుల భవిష్యత్తును ఫణంగా పెడుతున్న నేపథ్యంలోనే టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష పదవి నుంచి మామిడి సోమయ్యను రాష్ట్ర కమిటీ బహిష్కరించినట్లు వివరించారు. సంఘం వార్షిక నివేదికల ప్రకారం యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్, ప్రధానకార్యదర్శి బి.బసవపునయ్య నేతృత్వంలో నడుస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ ను అసలైనసంఘంగా కార్మిక శాఖ గుర్తించిందని తెలియజేశారు. సంఘం నుంచి బహిష్కరణకు గురైన మామిడి సోమయ్య పులిపల్పుల ఆనందం, బండి విజయ్ కుమార్ , తన్నీరు శ్రీనివాస్, రాచర్ల వెంకటేశ్వర్లు, కుడితూడి బాపూరావు తదితరులు ఆయా కోర్టుల్లో వేసే కేసులు, పత్రికా ప్రకటనలు, నిర్వహించే సమావేశాలతో టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని వారు బుధవారం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# కాంగ్రెస్ నైజం హిందూ విద్వేషమే

**కొండా సురేఖ వ్యాఖ్యలపై బచ్చు కృష్ణప్రియ నిప్పులు**
**– బరాబర్ అంటాం**
**జై శ్రీరామ్.. మా నరనరాల్లో రాముడే ఉన్నాడు**
**– మంత్రి పదవిలో ఉండి దేవుళ్లను కించపరుస్తారా ?**
**– మేడ్చల్ మహిళా బిజెపి నేత ధ్వజం**



మేడ్చల్, మే 6 ( మనం జిల్లా ప్రతినిధి ): కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార మదంతో హిందూ ధర్మాన్ని, దేవాలయాలను కించపరచడమే ధ్యేయంగా పెట్టుకున్నారని మేడ్చల్ పట్టణ బిజెపి సీనియర్ మహిళా నాయకురాలు బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి కొండా సురేఖ ఇటీవల చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆమె మండిపడ్డారు.

## హిందూ సంప్రదాయాలు పాటిస్తూనే విమర్శలా ? :

బచ్చు కృష్ణప్రియమల్లారెడ్డి మాట్లాడుతూ కొండా సురేఖ ఒక పుణ్యస్త్రీగా బొట్టు పెట్టుకుని, గాజులు ధరించి హిందూ సంప్రదాయాలను పాటిస్తున్నట్లు కనిపిస్తూనే, మరోవైపు హిందూ దేవుళ్లను తిట్టడం అత్యంత ఆశ్చర్యకరమని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి దేవుళ్లను కించపరిచేలా మాట్లాడటం ఆమె అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

## పైసల కోసం మేము నినాదాలు చేయం

జై శ్రీరామ్ అంటే పైసలు పడుతున్నాయా ?అని ప్రశ్నించిన కొండా సురేఖకు కృష్ణప్రియ గట్టి కౌంటర్ ఇచ్చారు. మరి మీరు 'జై సోనియమ్మ' అంటే మీకు ఎన్ని పైసలు పడుతున్నాయి ? పూటకో పార్టీ మార్చే మీకు విలువలతో కూడిన రాజకీయం ఏం అర్థమవుతుంది ? భారతీయ జనతా పార్టీలో ప్రతి కార్యకర్త నిస్వార్థంతో పని చేస్తారు. మాకు రాముడంటే రాజకీయం కాదు, అదొక విశ్వాసం.

## బరాబర్ అంటాం.. 'జై శ్రీరామ్'


సీఎం రేవంత్ రెడ్డి మొదలుకొని కొండా సురేఖ వరకు కాంగ్రెస్ నాయకులందరికీ హిందువులన్నా, హిందూ దేవాలయాలన్నా చులకన భావం ఏర్పడిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడు నడిచిన ఈ నేల మీద, శ్రీరాముని కథలు వింటూ పెరిగామని, మా పనులన్నీ ఆ రాముడి నామంతోనే మొదలవుతాయని స్పష్టం చేశారు. జై శ్రీరామ్ అనే నినాదం మా దేహంలో లీనమైపోయింది. మీలాంటి వారు వందమంది వచ్చి మొరిగినా మా నినాదం ఆగదు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా 'బరాబర్ జై శ్రీరామ్' అని గర్వంగా చెబుతాం.

# చీకటి పడిందా.. దందా షురూ

**ప్రజా పాలనలో ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యం**
**ప్రజా పాలనలో చేసిన ఫిర్యాదుల ను లైట్ తీసుకుంటున్న మట్టి అక్రమ తరలింపు దారులు**
**సమగ్ర విచారణ జరిపి అక్రమంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకోవాలని డిమాండ్లు**



మేడ్చల్, మే 6 ( మనం జిల్లా ప్రతినిధి ): అబ్బే... ఇది ప్రభుత్వ ప్రాజెక్ట్ అండి.. ఇందులో నుండి మట్టిని తరలించడం కుదరదు.. అంటూనే చీకటి పడిందంటే చాలు దంద మొదలవుతుంది. అది పేరుకే ప్రభుత్వ ప్రాజెక్టు ... అక్కడ నడిచేది అంతా ప్రైవేట్ దందా .. ఎవరైనా అడ్డు చెప్తే పోలీసు కేసులే.. అదేనండి ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ వార్డు కార్యాలయం పరిధిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్ట కింద చేపడుతున్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లోని భాగోతం ఇది. దీనిపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు, మేడ్చల్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యం.



## రూ. 2,500 చొప్పున అమ్మకాలు

ఎల్లంపేట మున్సిపల్ పరిధి ఘనపూర్ వార్డ్ కార్యాలయం పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్ట కింద హైదరాబాదుకు మంచినీటి సరఫరా చేసేందుకు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు కోసం ఓ భారీ సంస్థకు కాంట్రాక్ట్ అప్పగించారు. ఆ సంస్థ నుంచి సబ్ కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తులు ఈ స్థలం నుండి అక్రమంగా మట్టిని తోడుతూ బయట అమ్ముకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.రూ. 2500 చొప్పున అమ్ముతూ అక్రమార్జనకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టి రవాణా చేసేందుకు పొందిన అనుమతులు ఏమీ లేకున్నా అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలోనే మట్టిని పోసుకొని అనంతరం దానిని వాడుకోవాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం భూమి నుండి తీసిన మట్టి ఎక్కడ కనిపించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

## నిర్వాహకుని మాట ఒక రకం.. టిప్పర్ల యజమానుల మాట మరోరకం

ఇది ప్రభుత్వ ప్రాజెక్టు.. ఇందులో నుండి మట్టి తరలించడం లేదు అంటూ సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న సుధాకర్ పేర్కొంటుండగా.. ఇక్కడి నుండి మట్టి కొనుగోలు చేసి అమ్మకాలు సాగిస్తున్నట్లు టిప్పర్ల యజమాని ( పేరు చెప్పడానికి ఇష్టపడని) వారు పేర్కొంటున్నారు. సబ్ కాంట్రాక్టు తీసుకున్న సుధాకర్ ఏ మాకు మట్టి అమ్ముతున్నట్లు సదర్ వ్యక్తి పేర్కొన్నారు. ఇక్కడి నుండి రూ. 2500 కొనుగోలు చేసి బయట అవసరాలకు తగ్గట్టు అమ్ముకుంటామని వారు పేర్కొన్నారు. దీనిని బట్టి సబ్ కాంట్రాక్ట్ చేస్తున్న సుధాకర్ చెప్పినవి అన్ని అబద్ధాలేనని స్పష్టమవుతుంది. ఎవరైనా ప్రశ్నిస్తే పోలీసు కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని విమర్శించారు.

## సమగ్ర విచారణ జరిపించాలి

చీకటి పడితే చాలు అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు సంబంధిత రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని అమ్ముకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పారిశుధ్యంపై ఎంఎంసి కట్టుదిట్ట చర్యలు

**శానిటేషన్ ఫీల్ అసిస్టెంట్లతో ఎంఎంసి కమీషనర్ సమావేశం..**





సికింద్రాబాద్, మే 06 (మనం న్యూస్) నగర పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. బుధవారం తార్నాకలోని ఎంఎంసి ప్రధాన కార్యాలయంలో ఉప్పల్ జోన్ పరిధిలోని శానిటేషన్ ఫీల్ అసిస్టెంట్ (ఎస్ ఎఫ్ ఏ) లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. శానిటేషన్ సిబ్బందిని ఇతర పనులకు వినియోగించవద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే జోనల్ కమిషనర్ అనుమతితో పని అప్పగించాలని స్పష్టం చేశారు. రోడ్లపై పేరుకుపోయే చెత్తను వెంటనే జీవిపి పాయింట్లకు తరలించి, ప్రతిరోజూ తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాట్ వాహనాల ట్రిప్పులపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలని, ప్రతి ఎస్టీపీ వద్ద రోజువారీ ట్రిప్స్ నమోదు చేయాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ, స్వీపింగ్ పనులు పూర్తి స్థాయిలో అమలు కావాలని, సిబ్బంది హాజరు శాతాన్ని పెంచాలని తెలిపారు. రోడ్ మార్జిన్ లు శుభ్రంగా ఉంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మార్జిన్ లెవెలింగ్ పనులను సమాంతరంగా నిర్వహించాలని సూచించారు. మరో 20 రోజుల్లో మళ్లీ జోనల్ వారీగా సమీక్ష నిర్వహించి పురోగతిని పరిశీలిస్తామని కమిషనర్ తెలిపారు.

# మల్కాజ్గిరి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు



**శానిటేషన్, అభివృద్ధి పనులపై కఠిన ఆదేశాలు..**

ఏఎస్ రావు నగర్, మే 6 (మనం న్యూస్): మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలలో భాగంగా కాప్రా సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఎంటమాలజీ, రెవెన్యూ, యూపీడీ విభాగాల పనులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నగర్ కాలనీలో ఇంటింటి చెత్త సేకరణ, జీవీపీలు (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్) నిర్వహణను పరిశీలించి, ట్రాన్స్ఫార్మర్ల చుట్టుపక్కల ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. శ్రీనివాస్ నగర్ పార్క్-2లో దాదాపు పదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన పిల్లల ఆటపాటల సామగ్రి (చిల్డ్రన్స్ ప్లేయింగ్ ఎక్విప్మెంట్) మరమ్మతులపై ఇంజనీరింగ్ విభాగానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

అరుణ్ కాలనీలో కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ వివాదంపై స్పందించిన కమిషనర్, సమస్యలను తక్షణమే పరిష్కరించి కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.



రాజరాజేశ్వరి కాలనీలో ల్యాండ్మార్క్ అపార్ట్మెంట్ సమీపంలోని నాలా డీసిల్టింగ్ పనులను పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం వంపుగూడ డివిజన్ పరిధిలోని లక్ష్మి నగర్, వెస్ట్రన్ బ్లిస్ కాలనీలలో దోమల పెరుగుదలకు కారణమయ్యే బ్రీడింగ్ పాయింట్లను గుర్తించి, నివారణ చర్యలను సమీక్షించారు.

వెస్ట్రన్ బ్లిస్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడిన కమిషనర్, కాలనీలో నిల్వవున్న మురుగు నీటి వల్ల దోమలు పెరిగే అవకాశముందని పేర్కొని, తక్షణమే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# కీసరలో ఎన్సీసీ కేడెట్లకు పోక్సో చట్టంపై అవగాహన

**- బాలల భద్రతపై దృష్టి..**

కీసర, మే 6 (మనం న్యూస్) : మల్కాజ్గిరి సెక్యూరిటీ కౌన్సిల్, మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కీసరలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యా సంస్థల సొసైటి లో 600 మందికి పైగా ఎన్సీసీ కేడెట్లకు పోక్సో చట్టంపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. బాలల భద్రత, సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ పోలీస్ కమిషనర్ శ్రీమతి సుమతి, ఐపీఎస్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. మల్కాజ్గిరి సెక్యూరిటీ కౌన్సిల్ తరపున శ్రీమతి సావిత్రి నాయకత్వం వహించగా, భిక్షపతి ఆధ్వర్యంలోని ఉమెన్ షీ టీమ్ బృందం కూడా పాల్గొంది. ఈ సందర్భంగా వక్తలు పోక్సో చట్టంలోని ముఖ్య అంశాలను వివరించడంతో పాటు, మంచి స్పర్శ - చెడు స్పర్శ పై కేడెట్లకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఇంటరాక్టివ్ చర్చలు, వాస్తవ సంఘటనల ద్వారా అసురక్షిత పరిస్థితులను ఎలా గుర్తించాలి, వాటిపై ఎలా స్పందించాలి అనే విషయాలను వివరించారు.

దుర్వినియోగానికి వ్యతిరేకంగా గళం విప్పడం చాలా ముఖ్యం. ఎవరూ నిశ్శబ్దంగా బాధ పడకూడదు. బాధితులకు చట్టపరమైన రక్షణ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అని అసోసియేట్ డైరెక్టర్ సావిత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో మేజర్ జయసుధ, కల్నల్ లెఫ్టినెంట్ సంగీతా కుమారి, సుబేదార్ మేజర్ ముఖేష్ కుమార్ కీలక పాత్ర పోషించారు. యువ కేడెట్లలో వ్యక్తిగత భద్రత, చట్టపరమైన హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు, వేధింపులు ఎదురైనప్పుడు ధైర్యంగా నివేదించే ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో ఈ కార్యక్రమం ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఇలాంటి అవగాహన సదస్సులను పాఠశాలలు, కళాశాలలు నిర్వహించేందుకు ముందుకు రావాలని మల్కాజ్గిరి సెక్యూరిటీ కౌన్సిల్ పిలుపునిచ్చింది. ఆసక్తి గల సంస్థలు అసోసియేట్ డైరెక్టర్ శ్రీమతి సావిత్రిని సంప్రదించవచ్చని సూచించింది.



# బోడుప్పల్ సర్కిల్‌లో రాజకీయ అండతో అక్రమ నిర్మాణం?

ఏ పార్టీ అధికారంలో ఉంటే అదే పార్టీ జెండా ఎత్తేపూటకో రంగు మార్చే మాజీ కార్పొరేటర్ అసలు రంగు బయటపడింది!

జీహెచ్ఎంసీ అధికారులను ఎగతాళి చేస్తూ మీరు ఏమి చేయలేరు అన్నట్టుగా బహిరంగ సవాలు!

చట్టం మీకేనా? మిగతావారికి లేదా?

అధికారుల మౌనం వెనుక ఎవరి ఒత్తిడి?

మాజీ కార్పొరేటర్ అండ డిప్యూటీ కమిషనర్ మౌనం-అక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ఇదేనా?

అక్రమాలు కళ్ల ముందే డిప్యూటీ కమిషనర్ ఎందుకు నిశ్శబ్దం?

చర్యలు తీసుకోవాల్సిన డిప్యూటీ కమిషనర్ చూడటమే బాధ్యతా?

అక్రమ నిర్మాణాలకు అండ ఎవరిది రాజకీయమా? అధికారులదా?

ప్రజలు ఫిర్యాదు చేస్తే అధికారులు ఎందుకు స్పందించడం లేదు?

చట్టం ముందు అందరూ సమానమా లేక ప్రభావవంతులకు మినహాయింపా?

డిప్యూటీ కమిషనర్ చర్యలు లేకపోవడం వెనుక అసలు కారణం ఏమిటి?



మేడిపల్లి మే-6(మనం న్యూస్): మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలంలో మల్కాజ్గిరి కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల హెవీ వెయిట్ కాంట పక్కన అనుమతులకు మించి అంతస్తులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం వివాదంగా మారింది. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఓ మాజీ కార్పొరేటర్ అండతో ఈ నిర్మాణం కొనసాగుతోందని, నిర్మాణదారుల నుంచి రూపాయలు వసూలు చేసి సహకారం అందిస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రధానంగా,అనుమతి లేని సెల్లార్తో పాటు అదనపు అంతస్తులు నిర్మించడం ద్వారా నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నారని సమాచారం.ఈ వ్యవహారంలో సంబంధిత జిహెచ్ఎంసి. అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అనుమతికి మించి అంతస్తుల నిర్మాణం

## అక్రమ సెల్లార్ నిర్మాణం

మాజీ కార్పొరేటర్ అండతో నిర్మాణం కొనసాగింపు

నిర్మాణదారుల నుంచి రూపాయలు వ... చేస్తున్నారనే ఆరోపణ

జిహెచ్ఎంసిఅధికారుల మౌనం/సహకారం పై అనుమానాలు

స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ,ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని అంటున్నారు. దీనితో ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది.

రాజకీయ అండ లేకుండా ఇలా నిర్మాణం సాధ్యమా?

ఎఏఈ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?

అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన వారు ఎందుకు చూస్తూ ఉండిపోయారు?

ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు....

# అనధికారికంగా నడుస్తున్న డెర్మాటలజీ క్లినిక్ లు సీజ్

## సీజ్ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ

మేడ్చల్, మే 6 ( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అనధికారికంగా నడుస్తున్న హెయిర్, స్కిన్ డెర్మాటలజీ క్లినిక్లపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలలో ప్రోగ్రాం అధికారులు డా. గీతా, డా. పవన్, వసంత డిప్యూటీ డెమో పాల్గొని, కే.పీ.హెచ్.బి పరిధిలోని పలు క్లినిక్లను పరిశీలించారు.

తనిఖీల సందర్భంగా రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న క్లినిక్లు

1)వావ్ మెన్ స్కిన్, కాస్మెటిక్ హెయిర్ ట్రాన్స్ప్లాంటేషన్ క్లినిక్

2)హెచ్సి హెయిర్ క్రియేషన్స్

3)డెర్మో 360 కాస్మెటాలజీ

4)అమిస్టా కాస్మెటాలజీ

క్లినిక్లు ఎటువంటి చట్టబద్ధ రిజిస్ట్రేషన్ లేకుండా, అర్హత కలిగిన వైద్యులు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నందున, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అలోపతి







చట్టం-2010 ప్రకారం సీజ్ చేశారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఈ క్లినిక్లు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమైన సేవలను అందిస్తున్నట్లు, అదనంగా పేషెంట్ల నుండి ప్యాకేజీల రూపంలో ముందుగానే అధిక మొత్తాలను వసూలు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి మాట్లాడుతూ,

కేవలం రిజిస్ట్రేషన్ ఉండటం సరిపోదని,. ప్రతి వైద్య సేవలు తగిన అర్హతలు కలిగిన వైద్యులచే, చట్టబద్ధ నిబంధనల ప్రకారం మాత్రమే అందించాలన్నా రు . నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ప్రజల ఆరోగ్యంతో చట్ట విరుద్ధం గా ప్రవర్తించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదు అని హెచ్చరించారు.




# విస్తృత స్థాయిలో వెక్టర్ కంట్రోల్ చర్యలు



మేడ్చల్, మే 6 ( మనం జిల్లా ప్రతినిధి); 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో వెక్టర్ కంట్రోల్ చర్యలు చేపట్టారు.

నగర వ్యాప్తంగా మొత్తం 20 చోట్ల ఈ కార్యక్రమాలు చేపట్టి దోమల నివారణకు చర్యలు చేపట్టడం జరిగింది. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడం లక్ష్యంగా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రధానంగా లార్వా పెరుగుదల కేంద్రాలను గుర్తించి, అక్కడ వెంటనే యాంటీ లార్వల్ ఆపరేషన్స్ చేపట్టడం జరిగింది. నాళాలు, చెరువులు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, ఎంఎల్ ఆయిల్ వాడుతూ దోమల పెరుగుదలను నియంత్రించే చర్యలు చేపట్టారు.అదేవిధంగా, డ్రోన్ సాయంతో స్ప్రేయింగ్ నిర్వహించి, చేరుకోవడానికి కష్టమైన ప్రాంతాల్లో కూడా సమర్థవంతమైన నియంత్రణ చర్యలు అమలు చేశారు. ఫాగింగ్ యంత్రాల ద్వారా కాలనీలు, బస్తీలు మరియు ప్రధాన రహదారుల వెంట విస్తృతంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



